WWW.EPAPER.MAHAADAILY.COM

Follow: @ANNTELUGU

ANN తెలుగు

# మహా పత్రిక

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్-వనపర్తి-గద్వాల-నారాయణపేట

01-11-2024 | శుక్రవారం, హైదరాబాద్



## ట్రాఫిక్ గాలికి.. వసూళ్లకు పరుగులు..

- నగరంలో ఎక్కడికక్కడే నిలుస్తున్న ట్రాఫిక్
- సమస్య పరిష్కారంపై ట్రాఫిక్ పోలీసుల దృష్టేది?

02



# ఇసుక మాయం

### డబుల్ బెడ్రూం నిర్మాణాల కోసం నిల్వ

### రాత్రికి రాత్రే తరలించిన నాయకులు.. పట్టించుకోని అధికారులు

**మహా, మక్తల్ :**

మక్తల్ పట్టణానికి కూతవేటు దూరంలో సర్వేనెంబర్ 971లో పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాన్ని కేసీఆర్ సర్కారు ప్రారంభించింది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పనులు నిలిచిపోయాయి. కాగా, కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చాక ఇండ్ల నిర్మాణం కోసం తీసుకొచ్చిన ఇసుకను ప్రస్తుతం అధికార పార్టీకి చెందిన ఓ ప్రజాప్రతినిధి అండదండలను చూసుకొని కొందరు నాయకులు రాత్రికి రాత్రే ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరలిస్తున్నారు.

రెండు నెలల కిందట సైతం మాజీ ప్రజా ప్రతినిధి రెండు టిప్పర్ల ద్వారా ఇసుకను తరలించినట్లు ఆరోపణలున్నాయి. అధికారం ఉందని ఇష్టానుసారంగా ఇసుక ను అక్రమంగా తరలించడం సరికాదని ప్రజలు అంటున్నారు. అధికారులు స్పం దించి ఇసుక తరలించిన వారిపై చర్య లు తీసుకోవాలని కోరుతున్నారు.

### చట్టపరంగా చర్యలు తీసుకుంటాం..

“మక్తల్ సమీపంలోని డబుల్ బెడ్రూం నిర్మాణాల వద్ద ఉన్న ఇసుకను తరలించిన విషయం తమ దృష్టికి రాలేదు. ఆర్ఐతో వి చారణ చేపట్టి ఇసుక అక్రమంగా తరలించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.

– సతీశ్‌కుమార్, తాసీల్దార్



ఇంటి ముందు ముగ్గువేస్తున్న వారిపైకి

## దూసుకెళ్లిన కారు.. ఇద్దరికి తీవ్ర గాయాలు..

**మహా, మధ్యప్రదేశ్ :**

మధ్యప్రదేశ్ రాష్ట్రంలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఇండోర్‌లో ఓ కారు బీభత్సం సృష్టించింది. ఇంటి ముందు ముగ్గు వేస్తున్న ఓ బాలిక, మహిళపైకి దూసుకెళ్లింది. సోమవారం ఉదయం రద్దీగా ఉన్న ఓ వీధిలో ఇంటి ముందు 14 ఏళ్ల బాలిక, 21 ఏళ్ల మహిళ ముగ్గు వేస్తున్నారు. ఆ సమయంలో అతి వేగంగా వచ్చిన కారు.. అదుపుతప్పి వీరిపైకి దూసుకెళ్లింది. ఈ ఘటన అనంతరం డ్రైవర్ కారును అక్కడే వదిలేసి పరారయ్యాడు. ఈ ప్రమాదంలో బాలిక, మహిళకు తీవ్ర గాయాలైనట్లు తెలిసింది.



# పండుగపూట విషాదం..

### హై టెన్షన్ వైర్ తగిలి బాలుడికి తీవ్ర గాయాలు

**మహా, హైదరాబాద్ :**

వెలుగులు నింపాల్సిన దీపావళి పండుగ వారి కుటుంబంలో చీకట్లను మిగిల్చింది. దీపాల పండుగను ఎంతో ఘనంగా జరుపుకోవాలని ఆశపడ్డ వారికి తీవ్ర నిరాశే మిగిలింది. వివరాల్లోకి వెళ్తే.. దీపావళి పండగ సందర్భంగా లైటింగ్ ఏర్పాటు చేస్తుండగా, ఇంటి పైనుంచి వెళ్తున్న హై టెన్షన్ వైర్ తగిలి బాలుడి శరీరం పూర్తిగా కాలిపోయింది. ఈ విషాదకర సంఘటన అంబర్‌పేటలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దీపావళి పండగ సందర్భంగా లైటింగ్ ఏర్పాటు చేస్తుండగా, ఇంటి పైనుంచి వెళ్తున్న హై టెన్షన్ వైర్ తగిలి అభి(14) అనే బాలుడి శరీరం పూర్తిగా కాలిపోయింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే బాలుడిని చికిత్స నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. కాగా, అభి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కుల గణన కోసం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తాం: మంత్రి పొన్నం



**మహా, హైదరాబాద్ :**

కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో భాగంగా రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు.. దేశంలో మొదటిసారి సమగ్ర కుల గణన ప్రక్రియ ఈనెల 6 వ తేదిన ప్రారంభమవుతుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం ఆయన గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. సమగ్ర సర్వే సక్రమంగా జరిగి భవిష్యత్‌లో అందరికి సమ న్యాయం జరిగేలా అందరు సహకరించాలన్నారు. దీనికి సంబంధించి త్వరలో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో ఉన్న కాంగ్రెస్ నాయకులు కూడా గ్రామీణ ప్రాంతాలలో అధికారులకు సహకరించాలని సూచించారు. 150 ఇళ్లకు అధికారుల బృందం సమగ్ర సమాచార సేకరణ చేపడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు అన్ని రకాలుగా అందుబాటులో ఉండాలన్నారు.




ప్రైవేట్ ట్రావెల్ బస్సు

## ఢీకొని వ్యక్తి మృతి..

### జీడిమెట్లలో ఘటన

**మహా, హైదరాబాద్ :** ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన జీడిమెట్ల పరిధి షాపూర్‌నగర్ చౌరస్తాలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రహదారి దాటుతున్న వ్యక్తిని వేగంగా వచ్చిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు పాదచారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సదరు వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు.